నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
08.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

## మొక్కజొన్న వంగడాలు

ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు 5 కొత్త హైబ్రిడ్ మొక్కజొన్న వంగడాలను సృష్టించారు. కోయంబత్తూర్‌లో నిర్వహించిన సమావేశంలో వీటిని ప్రదర్శించారు. కొత్త రకం వాటికి దక్కన్ హైబ్రిడ్ మేజ్– 144, 182, 193, 206, 218గా పేరు పెట్టారు. తాజాగా విడుదల చేసిన 5 కొత్త వంగడాలతో కలిపి తెలంగాణ వ్యవసాయ వర్సిటీ ఇప్పటి వరకు సృష్టించిన మొక్కజొన్న హైబ్రిడ్ రకాల సంఖ్య 24కు పెరిగింది.

nipuna
Every Wednesday Free Supplement
23 ఏప్రిల్ 2025
పేజీలు 8

## అంతర్జాతీయం

### ఐక్యరాజ్య సమితి

- దివ్యాంగులకు సాయం చేసేందుకు 9,90,000 అమెరికాన్ డాలర్ల ఆర్థిక సాయాన్ని భారత్ సియెర్రా లియోన్ దేశానికి ప్రకటించింది. భారత్–యూఎన్ భాగస్వామ్య నిధిలో భాగంగా ఈ సాయం భారత్ చేసింది. 2018లో ఈ నిధిని భారత్, యూఎన్ సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.

### యునెస్కో

- యునెస్కో నిర్వహించిన 'మెమరీ ఆఫ్




వరల్డ్ రిజిస్టర్'లో భగవద్గీత, నాట్యశాస్త్రాలను ఎంపిక చేశారు. దీంతో ఈ రిజిస్టర్‌లో భారత్ నుంచి అంశాల సంఖ్య 14కు చేరింది. ఈ రిజిస్టర్‌ను యునెస్కో 1992లో ఏర్పాటు చేసింది.

### ఇంటర్నేషనల్ మారిటైం ఆర్గనైజేషన్

- నౌకాయాన రంగం ద్వారా హరిత వాయు ఉద్గారాలను కచ్చితంగా నియంత్రించాలని నిర్ణయం తీసుకున్న తొలి సంస్థగా అంతర్జాతీయ మారిటైం ఆర్గనైజేషన్ నిలిచింది. యూకేలోని లండన్ కేంద్రంగా ఈ సంస్థ పనిచేస్తుంది. మొత్తం ప్రపంచ హరిత వాయు ఉద్గారాల్లో నౌకాయానం ద్వారా వచ్చేది 3 శాతం. దీన్ని కూడా భారీ స్థాయిలో తగ్గించాలన్నది తాజా లక్ష్యం.

### ఇంటర్‌పోల్ గవర్నెన్స్

- ఫ్రాన్స్‌లోని లియాన్ కేంద్రంగా పనిచేసే ఇంటర్‌పోల్ గవర్నెన్స్ కమిటీకి యూఏఈ నాయకత్వం వహించనుంది. అంతర్జాతీయ స్థాయిలో నేరాల కట్టడికి ఈ సంస్థ పనిచేస్తుంది.

### అంతర్జాతీయ సౌర కూటమి

- అంతర్జాతీయ సౌర కూటమికి సంబంధించిన భాగస్వామ్య ఫ్రేమ్‌వర్క్‌పై మారిషస్ సంతకం చేసింది. ఈ తరహా నిర్ణయం తీసుకున్న తొలి ఆఫ్రికా దేశం ఇది. ప్రపంచంలో మాత్రం ఇది నాలుగో దేశం. గతంలో ఈ ఫ్రేమ్‌వర్క్‌లో చేరిన దేశాలు– బంగ్లాదేశ్, భూటాన్, క్యూబా



## జాతీయం

### సూరత్ ఈటీఎస్

- సూరత్ ఉద్గార వాణిజ్య పథకం ప్రవేశపెట్టిన తర్వాత పరిశ్రమల నుంచి ఉద్గారాలు 20–30% తగ్గాయని అధ్యయనంలో తేలింది. వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు 2019లో గుజరాత్‌లోని సూరత్‌లో ఈ విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రపంచంలో ఈ పద్ధతిని ప్రవేశ పెట్టిన తొలి నగరం ఇది.

### బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్

- బీఎస్ఈని ఏర్పాటు చేసి 17 ఏప్రిల్ నాటికి 150 సంవత్సరాలు పూర్తయ్యింది. ఆసియా ఖండంలోనే ఇది తొలి స్టాక్ ఎక్స్ఛేంజ్. 1875లో ఏర్పాటు చేశారు. పత్తి వ్యాపారి ప్రేమ్‌చంద్ రాయ్‌చంద్ దీన్ని స్థాపించారు. మొదట దీని పేరు 'ది నేటివ్ షేర్–స్టాక్ బ్రోకర్స్ అసోసియేషన్' అని ఉంది.

### భారత్‌లో ఇటలీ ఉప ప్రధాని

- ఇటలీ ఉప ప్రధాన మంత్రి ఆంటోనియో తజని భారత్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ ఒప్పందాలు కుదిరాయి. రక్షణ, వాణిజ్యం, పర్యావరణ అనుకూల



విద్యుత్, వ్యూహాత్మక అనుసంధానత తదితర అంశాలపై భారత్, ఇటలీ అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.

### భారత్‌లో ఐబీసీఏ ప్రధాన కేంద్రం



- ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్ ప్రధాన కేంద్రం న్యూఢిల్లీలో ఏర్పాటు చేయనున్నారు. సచివాలయం కూడా ఇక్కడే ఏర్పాటు కానుంది. సింహం, పులి, చిరుత, చీతా, మంచు చిరుత, జాగ్వార్, ప్యూమా రక్షణకు దీన్ని ఏర్పాటు చేశారు. ఈ వ్యవస్థ ఏర్పాటును 2023లో ప్రకటించారు. రూ. 150 కోట్లు కేటాయించారు.

### గాలియం నైట్రైడ్ సెమీకండక్టర్

- ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో గాలియం నైట్రైడ్ ఆధారిత సెమీకండక్టర్‌ను ఆవిష్కరించారు. ఈ తరహా వ్యవస్థ భారత్‌లో ఇదే మొదటిది. సిలికాన్ లేదా ఇతర పదార్థాలతో ఉండే సెమీకండక్టర్ కంటే ఇది మెరుగైంది. ఉష్ణ స్థిరత్వంతో పాటు, సామర్థ్యం కూడా వీటికి ఎక్కువ ఉంటుంది. నిర్వహణ ఖర్చు కూడా తక్కువే.

### ఎగుమతుల వృద్ధిరేటు

- భారత వస్తు, సేవల ఎగుమతి వృద్ధి రేటు 5.5% నమోదైంది. 2024–25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం ఎగుమతుల విలువ 820.093 బిలియన్ డాలర్లు. అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 5.5% ఎక్కువ.

### కార్మిక మంత్రిత్వ శాఖ-స్విగ్గీ

- యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కార్మిక మంత్రిత్వ శాఖ, స్విగ్గీ ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. రానున్న 2–3 సంవత్సరాల్లో 12 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలన్నది ఈ ఒప్పందపు ప్రధాన సారాంశం.

### రైళ్లలో ఏటీఎం



- దేశంలో తొలిసారిగా రైళ్లలో ఏటీఎం సేవలు ముంబయి–మన్మాడ్ పంచవటి ఎక్స్‌ప్రెస్‌లో అందుబాటులోకి వచ్చాయి. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర సాయంతో మధ్య రైల్వే ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది.

## క్రీడలు

### మీరాబాయి చాను

- ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ కమిషన్‌కు చైర్‌పర్సన్‌గా మీరాబాయి చాను నియమితులయ్యారు. వైస్ చైర్‌పర్సన్‌గా సతీష్ కుమార్ బాధ్యతలు చేపడుతారు.



### మహిళల చెస్

- మహిళల ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌లో చైనా గ్రాండ్ మాస్టర్ జు వెన్‌జున్ విజయం సాధించింది. తుదిపోరులో ఆమె టన్ జొంగీని ఓడించారు.

### బిలియర్డ్స

- 2025 ఐబీఎస్ఎఫ్ ప్రపంచ బిలియర్డ్స చాంపియన్‌షిప్‌లో సౌరవ్ కొఠారీ విజయం సాధించారు. తుది పోరులో పంకజ్ అద్వానీని ఆయన ఓడించారు.

### సౌరవ్ గంగూలీ

- ఐసీసీ పురుషుల క్రికెట్ కమిటీకి చైర్మన్‌గా సౌరవ్ గంగూలీ తిరిగి నియమితులయ్యాడు. అలాగే ప్యానెల్ సభ్యుల్లో వీవీఎస్ లక్ష్మణ్ మళ్లీ తన స్థానాన్ని పొందారు.

## వార్తల్లో వ్యక్తులు

### బీఆర్ గవాయ్

- భారత తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పేరును ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా సిఫారసు చేశారు.



### దినేశ్ మహేశ్వరి

- 23వ న్యాయ కమిషన్‌కు చైర్మన్‌గా దినేశ్ మహేశ్వరి నియమితులయ్యారు. ఈ కమిషన్‌ను గతేడాది సెప్టెంబర్ 3న ఏర్పాటు చేశారు. హితేశ్ జైన్, ప్రొఫెసర్ డీపీ వర్మ సభ్యులుగా ఉన్నారు.

### బ్రైస్ ఒలిగుయి

- గబాన్ దేశ అధ్యక్షుడిగా సైనిక నాయకుడు బ్రైస్ ఒలిగుయి ఎన్నికయ్యారు.

### డేనియల్ నోబోవ్

- ఈక్వెడార్ అధ్యక్షుడిగా డేనియల్ నోబోవో ఎన్నికయ్యారు. ఆ దేశానికి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడం ఇది రెండోసారి.

## తెలంగాణ

### అగ్రస్థానంలో తెలంగాణ

- అత్యుత్తమ పోలీసింగ్‌కు సంబంధించి ఇండియన్ జస్టిస్ రిపోర్ట్–2025 ర్యాంకింగ్‌లో తెలంగాణ ప్రథమ స్థానంలో ఉంది. పోలీస్, న్యాయ వ్యవస్థ, జైళ్ల శాఖ, లీగల్ ఎయిడ్ పనితీరుపై ఇండియన్ జస్టిస్ రిపోర్ట్– 2019 నుంచి ఏటా నివేదికను విడుదల చేస్తుంది. అత్యుత్తమ పోలీసింగ్‌కు సంబంధించి తెలంగాణ 10 మార్కులకు 6.48 సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. పోలీస్, న్యాయ వ్యవస్థ, జైళ్ల శాఖ, లీగల్ ఎయిడ్ పనితీరును కలిపి చూస్తే తెలంగాణ జాతీయ స్థాయిలో మూడో స్థానంలో ఉంది. గత నివేదికలో 11వ స్థానంలో నిలిచింది.

### మారుబెని

- జపాన్ దేశానికి చెందిన ప్రముఖ వ్యాపార సంస్థ మారుబెనీ తెలంగాణలో పెట్టుబడులను పెట్టనుంది. ఈ సంస్థ 65 దేశాల్లో 410కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్, లీజింగ్ తదితర



రంగాల్లో ఈ సంస్థ అగ్రగామిగా ఉంది. రూ. 1000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టనుంది.

### రూ. 27 కోట్ల పెట్టుబడులు

- రాష్ట్రంలో రూ. 27 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రెడ్కోతో ఈ–కొరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జీపీఎస్ రెన్యువబుల్స్ ఆర్యా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. సుమారు 5600 మెగావాట్ల హరిత ఇంధన ప్లాంట్ల ఏర్పాటుకు ఈ రెండు సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి.

### భూ భారతి పోర్టల్

- భూ భారతి పోర్టల్‌ను ఏప్రిల్ 14న ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా 4 మండలాల్లో ఈ పోర్టల్‌ను అమలు చేయనున్నారు. మద్దూర్ (నారాయణ పేట జిల్లా), లింగంపేట (కామారెడ్డి), వెంకటాపూర్ (ములుగు), నేలకొండపల్లి (ఖమ్మం) మండలాలను ఎంపిక చేశారు. జూన్ 2 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుంది.

### పుప్పాలగూడలో ఐటీ హబ్

- అయిదు లక్షల మంది యువతకు ఉపాధి కల్పించేందుకు పుప్పాలగూడ పరిసరాల్లో తొలి దశలో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్‌ను ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. దీని ద్వారా హైదరాబాద్ ప్రగతి మరింత వేగవంతం అవుతుంది. పుప్పాలగూడ పరిసరాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పలు సొసైటీలకు దాదాపు 200 ఎకరాలు గతంలో ప్రభుత్వం కేటాయించగా ఇటీవల సుప్రీం కోర్ట్ వాటిని రద్దు చేసింది. ఈ భూమి



పక్కనే పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థకు చెందిన మరో 250 ఎకరాలు ఉండటంతో ఇక్కడ ఐటీ నాలెడ్జ్ హబ్ అభివృద్ధి కోసం మొత్తం 450 ఎకరాలు అందుబాటులో ఉన్నాయి.

### పేరూర్ గేజ్ స్టేషన్‌కు పురస్కారం

- ములుగు జిల్లాలో గోదావరి నది ఒడ్డున ఉన్న పేరూర్ గేజ్ స్టేషన్ నిర్వహణలో అత్యున్నత పనితీరు కనబరిచినందుకు కేంద్ర జల సంఘం పురస్కారం లభించింది. సీడబ్ల్యూసీ జాతీయ స్థాయిలో తొలిసారిగా గేజ్ స్టేషన్ల నిర్వహణపై పోటీలను నిర్వహించింది. దేశ వ్యాప్తంగా 28 సీడబ్ల్యూసీ గేజ్ స్టేషన్లను పరిశీలించి పేరూర్‌ను ప్రథమ బహుమతికి ఎంపిక చేశారు.

### ఎన్‌హెచ్ఆర్‌సీ

- తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌గా హైకోర్ట్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను ప్రభుత్వం నియమించింది. సభ్యులుగా జిల్లా మాజీ జడ్జి ఎస్. ప్రవీణ, విశ్రాంత ఐఏఎస్ అధికారి కిశోర్ నియమితులయ్యారు.

### కొత్త శనగ అశ్విని

- భారత వ్యవసాయ పరిశోధన సంస్థ కొత్తగా



రూపొందించిన పూస శనగ–4037 రకానికి తెలంగాణ దివంగత మహిళా వ్యవసాయ శాస్త్రవేత్త నూనావత్ అశ్విని పేరు పెట్టింది.

### లోకాయుక్తగా రాజశేఖర్ రెడ్డి

- తెలంగాణ లోకాయుక్తగా హైకోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ అడవెల్లి రాజశేఖర్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అయిదేళ్లు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ఉప లోకాయుక్తగా జిల్లా, సెషన్స్ మాజీ జడ్జి బీఎస్ జగ్జీవన్ కుమార్‌ను నియమించారు.

వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

